# ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, సదాశివనగర్ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి

శనివారం, మార్చి 7, 2026 పేజీలు : 7


# 99 రోజుల యజ్ఞాన్ని విజయవంతం చేయాలి

– జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క (దనసరి అనసూయ )



కామారెడ్డి ప్రతినిధి మార్చి 06. (ప్రజాజ్యోతి)

జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ఆద్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశం శుక్రవారం ఉమ్మడి జిల్లా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధికారులతో నిజామాబాద్ కలెక్టరేట్ లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంత్రి సీతక్క కు ఐడిఓసి చేరుకున్న సందర్భంగా పూల మొక్క అందించి స్వాగతం పలికారు. జిల్లా ఇంచార్జి మంత్రి



# గుడ్డు ధర ధమాల్

100 గుడ్ల హోల్‌సేల్ ధర రూ. 420

ఉత్పత్తి అధికంగా ఉండడం, వినియోగం, యుద్ధంతో ఎగుమతులు తగ్గడమే కారణం



## బార్లను తలపిస్తున్న

# బెల్ట్ షాపులు

- అధిక ధరలకు విక్రయాలు- పల్లెల్లో జోరుగా టెండర్లు
- మద్యాన్ని జోరుగా చిత్తుచిత్తుగా తాగుతున్న మైనర్ బాలులు
- వైన్ షాపులో ఉండే బ్రాండ్ లు, బెల్ట్ షాప్ లో లభ్యం
- పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చులు...?
- గ్రామాల్లో బెల్ట్ షాపుల వేలం పాటలు జోరు...?
- ఆదాయమే లక్ష్యంగా అధికారుల అండదండలు నిజమా...?
- ఎక్సైజ్ శాఖ అధికారుల కనుసనల్లోనే...?- తనిఖీల పేరుతో కాలయాపన..?
- ప్రభుత్వ నిబంధనల ప్రకారం మార్కెట్ ఎంత - వైన్స్ షాప్ నిర్వహణ తెలుసా?

-ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం

కామారెడ్డి డెస్క్ మార్చ్06 (ప్రజా జ్యోతి)

కామారెడ్డికి కూతవేటు దూరంలో, ఆ శాఖ కు సంబంధించిన అధికారుల కార్యాలయాల సాక్షిగా జోరుగా సాగుతున్న నయా దందా..? మార్పు రాదా లేక మార్చుకోరా లేక మారుస్తున్నారా? ఈ యొక్క అంశం ప్రతి ఒక్కరు చర్చించాల్సిన అంశం. పల్లెల్లో బెల్ట్‌షాపుల దందా జోరుగా సాగుతోంది పల్లెలు, మారుమూల గ్రామాలు రాత్రింబవళు మత్తులో ఊగు తున్నాయి. గ్రామాలు, తండాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడం తో కాపురాలు వీధి పాలవుతున్నాయి. జిల్లా లోని పలు మండలాలలో అధికారిక వైన్ షాప్ కు నిత్యం వచ్చే మద్యం ప్రియులకు ఎంఆర్పీ ధరకు అమ్మకాలు



# బార్లను తలపిస్తున్న బెల్ట్ షాపులు

చేస్తున్నారు. కానీ సిండికేట్ కారణంతో విచ్చలవిడిగా ముందుగానే బెల్ట్ షాపులకు మందు సప్లై, సమయానికి అరగంట ముందే షాప్ క్లోజ్, అదేంటని మందుబాబులు అడిగితే లెక్కలు చేసుకుంటున్నాం. షాప్ క్లోస్ అయింది. అంటున్నారు. గత్యంతరం లేక బెల్ట్ షాపులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా పెరుగుతున్న ఆదరణ, బెల్ట్ షాపు,నిర్వాహకులు క్వార్టర్ పై 10/- రూ. లు, హాఫ్ పై 20/- రూ. లు ఫుల్ పై కనీసం 80/- రూ. లు బీర్ పై 20/-రూ.లు అదనంగా వసూలు చేస్తున్నారు. వైన్ షాపుల్లో ఉండే ప్రతి ఒక బ్రాండ్ మందు, బెల్ట్ షాపుల్లో ఉండటం గమనార్హం. ప్రతి ఒక్క గ్రామంలో గల్లీ గల్లీకి బెల్ట్ షాపులు వెలవటంలో ఆంతర్యమేంటో అర్థం కాని పరిస్థితి. ఒక్క మాటలో చెప్పాలంటే సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు కేవలం గుడుంబా స్థావరాలపైనే దృష్టి పెట్టడంతో పరోక్షంగా బెల్ట్ షాపుల నిర్వాహకులను పెంచి పోషించినట్లుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు..

విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో పొద్దంతా పని చేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తుండటంతో యువత పెడదారి పడుతోంది. ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గ్రామాల్లో బెల్ట్ షాపుల వేలం పాటలు..

జిల్లా కేంద్రంలో ని ఆ..! మండలం లోని పలు గ్రామాల్లో బెల్ట్‌షాపుల నిర్వహణకు వేలం వేస్తున్నారు. గ్రామ పెద్దలంతా కలిసి గ్రామ అభివృద్ధి కోసం కొంత సొమ్ము ఇవ్వాలని తీర్మానాలు సైతం చేస్తున్నారు. ఈ సొమ్మును గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు వాడుతున్నారు. మండలంలోని లక్షలలో వేలం వేయడం జరుగుతోంది. ఏడాది నుంచి రెండేళ్లపాటు గ్రామంలో మద్యం విక్రయాలు నిర్వహించుకునేందుకు వైన్స్ యజమానులు అనధికారికంగా తీర్మానించారు. ఇలా అనేక గ్రామాల్లో ఈ తంతు కొనసాగుతోంది.

అధికారుల కనుసన్నల్లోనేనా..

జిల్లా కేంద్రంలోని అన్ని మండలాల వ్యాప్తంగా ప్రతి నెలా బెల్ట్ షాపుల ద్వారా లక్షల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. వైన్స్ యజమానులు, ఎక్సైజ్ అధికారుల అండదండలతో ఉమ్మడి మండలాల్లో గ్రామ గ్రామాన వేలంపాట ద్వారా సుమారు గ్రామ అభివృద్ధి పేరట సంవత్సరానికి గాను ఏడు లక్షల నుండి తొమ్మిది లక్షల వరకు వేలం పాట పాడి దక్కించుకుంటున్న బెల్టు షాపులు, ఈ విధంగా గ్రామస్థాయి రాజకీయ నాయకుల నుండి పై స్థాయి రాజకీయ నాయకుల అండదండలతో , ఎక్సైజ్ శాఖ కల్సనాల్లో బెల్ట్‌షాపులు ఏర్పాటవుతున్నాయ...? మద్యం అధికంగా విక్రయించడానికి ప్రభుత్వం ఎక్సైజ్ అధికారుల ద్వారా మద్యం వ్యాపారులపై ఒత్తిడి తీసుకువస్తోందని, ఈ క్రమంలోనే మద్యం వ్యాపారులు సిండికేట్‌గా మారి ఎక్కువ ధరలకు ఊరూరా బెల్ట్‌షాపులు పెట్టి అనధికారికంగా అమ్ముతున్నారన్న విమర్శలు ఉన్నాయి.?



యువత పేడదారి కి ఎవరు బాధ్యత..?

గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికంగా బలపడిన కుటుంబాలు ఉండవు కాబట్టి కాస్తంత సేద తీర్చుకోనికి మద్యం సేవిస్తూ విశ్రాంతి తీసుకునేవారు. కానీ నేటి తరుణంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు గల్లీ గల్లీల లో జోరుగా విక్రయించడం వలన యువత కాస్త పెడదారి పట్టి అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే ఈ రోజుల్లో జరుగుతున్న బెట్టింగులు గాని, క్రికెట్ ఫిక్సింగ్ గాని, ముఖ్యంగా బర్త్డే పార్టీలు, పెళ్లి డిన్నర్ దావతులు, రిసెప్షన్ దావత్ లు, భరత్ కార్యక్రమాలను విచ్చలవిడిగా నిర్వహిస్తున్న తరుణంలో మద్యాన్ని సేవించడం ఓ ట్రెండ్ గా మారింది. తద్వారా యువత మత్తుకు బానిసై వివిధ రకాల, అనుకోని సంఘటనలో మత్తులో ఉండి నానా అర్థాలకు, వివిధ చెడు కారణాలకు, రోడ్డు ప్రమాదాలకు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు దారితీస్తున్న తరుణం..!

తనిఖీల పేరుతో కాలయాపన..?

సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీల పేరుతో కాలయాపన చేయడం మానేసి మద్యంపై శ్రద్ధ పెడితే ఇలాంటి ఘటనలు పునరావృతం అయ్యే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయి. రాష్ట్రంలో ఏ చోట చూసినా ఘటన జరిగిన కారణాలకు, ప్రమాదాలు జరిగిన ఘటనలకు విచ్చలవిడిగా మద్యం సేవించడం వలన మత్తులో మందుబాబులు పెట్రేగిపోయి వివిధ దౌర్జన్యాలకు, విధ్వంసాలకు, రోడ్డు ప్రమాదాలకు, కారణమవుతూ వారి కి సంబంధించిన కుటుంబాల కల్లోహాల లో, సంసార చిక్కులలో బాధపడుతూ కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారు. ఇకనైనా ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన మార్గదర్శకాలతో ప్రజలలో అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వాన్నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వసిస్తున్నారు.

మద్యం షాపు ప్రభుత్వానిబంధనలు..?

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్యం దుకాణాల టెండర్ ప్రక్రియ జీవో ప్రకారం మద్యం షాపు అదేవిధంగా అటాచ్ ఉండాల్సిన పర్మిట్ రూమ్ ఎంత సైజులో ఎంత వెడల్పుల్లో ఉండాలో కాస్తంత కూడా తెలియని వైన్స్ యాజమాన్యాలు, వారికి నచ్చినట్లు మందుబాబులు మెచ్చే టట్లు ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వం నిబంధనలు విస్మరిస్తూ విచ్చలవిడిగా పర్మిట్ రూములకు సకల సౌకర్యాలతో కూడిన పర్మిట్ రూములు మందు బాబులకు ఆడుకున్న ఆటపాడుకున్న పాట ఇదే రీతిలో కొనసాగితే విశ్రాంతి గదిగా ఉపయోగించుకునే అవకాశం కూడా లేకపోలేదని మేధావి వర్గం భావిస్తోంది

## గుడ్డు ధర ధమాల్

కామారెడ్డి, మార్చి 6: ఓవైపు ఉత్పత్తి అధికంగా ఉండడం, మరోవైపు వినియోగంతో పాటు ఎగుమతులు తగ్గడంతో కోడి గుడ్డు ధర పడిపోయింది. విశాఖ జిల్లాలో 100 గుడ్ల హోల్‌సేల్ ధర శనివారం రూ.420గా నెక్ వర్గాలు నిర్ణయించాయి. రాష్ట్రంలో రోజుకు ఫారాల నుంచి దాదాపు 5 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. మొత్తం ఉత్పత్తిలో సగం మాత్రమే రాష్ట్రంలో వినియోగిస్తుండగా.. మిగతావి దేశంలోని ఇతర రాష్ట్రాలకు పంపుతున్నారు. అయితే అక్కడ కూడా వినియోగం తగ్గడంతో ధరలు తగ్గాయి. యుద్ధం ప్రభావంతో గల్ఫ్ దేశాలకు చెన్నై పోర్టు నుంచి ఎగుమతులు నిలిచిపోయాయని, ఇది కూడా ధరలపై ప్రభావం చూపిందని కోళ్ల రైతులు పేర్కొంటున్నారు. విశాఖ జిల్లాలో రైతు బజార్‌లో ఒక్కో గుడ్డును రూ.4.45కు విక్రయిస్తున్నారు. బయట చికెన్ షాపుల్లో రూ.5 నుంచి రూ.5.50కు, కిరాణా దుకాణాల్లో రూ.6కు అమ్ముతున్నారు. గతేడాది డిసెంబరు 20న 100 గుడ్ల ధర రికార్డు స్థాయిలో రూ.678కు చేరింది. రిటైల్‌లో గుడ్డు రూ.8కు విక్రయించారు. ఆ తర్వాత ధర నెమ్మదిగా తగ్గినా, గత వారం రోజుల నుంచి మరింతగా పడిపోయింది.

## 99 రోజుల యజ్ఞాన్ని విజయవంతం చేయాలి

సీతక్క మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' లో 99 రోజుల పాటు జిల్లా యంత్రాంగం ఒక యజ్ఞం లా చేపట్టి ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు యుద్ధప్రాతిపదికన ఆయా శాఖల సంక్షేమ ఫలాలు అర్హులైన వారికి అందించాలని అన్నారు.

ఈ 99-రోజుల కార్యాచరణ ప్రణాళిక 10 ప్రధాన అంశాలతో (థీమ్స్)

1. పరిసరాల పరిశుభ్రత మరియు ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ళ పరిష్కరణ

2. ఆరోగ్యం
3. సురక్షితంగా చేరుకోండి (అర్రివె- ఆలివ్)
4. సంక్షేమం
5. పిల్లల భద్రత మరియు రక్షణ మరియు డ్రగ్స్కు నో
6. రైతులు (వ్యవసాయం)
7. విద్య
8. యువత మరియు క్రీడలు
9. మహిళలు
10 పర్యావరణం

పది థీమ్ ల పై దృష్టి సారించాలని
99 రోజుల యాక్షన్ ప్లాన్
తయారుచేసి ప్రతి రోజు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను జిల్లా ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో జిల్లాలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంను ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు.

మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ఈ ప్రణాళికను అమలు చేయాలని అన్ని శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులు గ్రామ స్థాయి నుంచి మండలస్థాయి, జిల్లా స్థాయి. రాష్ట్ర స్థాయి వరకు షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలను నిర్వహించి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని, వచ్చే 99 రోజులు అత్యంత కీలకం అని అన్నారు.

ఈ కార్య క్రమాన్ని పక్కాగా అమలు చేసి ఈ 99 రోజుల్లో ఫైళ్ల క్లియరెన్స్ తో పాటు అన్ని విభాగాలు,

సాంకేతిక సంస్కరణలు తేవాలి

పరిపాలనలో అధునాతన సాంకేతిక నైపుణ్యాలు రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పౌరులకు అవసరమైన సేవలన్నింటినీ మరింత సులభతరం చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నుంచే ఆన్ లైన్ ద్వారానే అన్ని సేవలు పొందేలా సాంకేతిక సంస్కరణలు తీసుకురావాలని ఆదేశించారు.

రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని ఆఫీసుల్లో పారిశుద్ధ్యం, డ్రైవ్ నిర్వహించాలి. 99 రోజుల కార్య క్రమ పురోగతిని వ్యక్తిగతంగా పరిశీ లిస్తా. క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తా.. అధికారుల పనితీరు లోపాలను సహించనని హెచ్చరించా రు. ఐఏఎస్ అధికారులే ప్రభుత్వానికి వెన్నెముక అని, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం... అమల్లోకి తెచ్చిన ప్రతి పాలసీ విజయం మీపైనే ఉంటాయన్నారు.

యాక్షన్ ప్లాన్
99 రోజుల ప్రణాళిక - ముఖ్య తేదీలు

మార్చి 12: సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు శిక్షణ గ్రామ సభలో ఇందిరమ్మ ఇల్లు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, మహాలక్ష్మి, రుణమాఫీ లబ్దిదారులు, తదితర వాటిని నిర్వహించాలని అన్నారు.
ఏప్రిల్ 2: గ్రామ పంచాయితీ స్థాయి
ఏప్రిల్ 16: మండల స్థాయి
మే 2: నియోజకవర్గ స్థాయి
మే 22: జిల్లా స్థాయి
జూన్ 2: రాష్ట్ర స్థాయి
కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో నిర్వహించతలపెట్టిన అభివృద్ధి పథకాలు అమలు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో అన్ని శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులను ,శంకుస్థాపనలు, ,గృహ ప్రవేశాలు, తదితర అభివృద్ధి పనులను చేపట్టి జిల్లాను మొదటి దశలో ఉంచాలని తెలిపారు.

ఈ సమావేశం లో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర,అదనపు కలెక్టర్లు విక్టర్,మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాఘవపూర్ లోప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

**కామారెడ్డి రూరల్ మార్చి 6 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం రాఘవపూర్గ్రామపంచాయతీ ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహణరాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని వేగవంతం చేయడం లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం నేటి నుంచి ప్రారంభమై జూన్ 12వ తేదీ వరకు మొత్తం 99 రోజుల పాటు కొనసాగనుందని అధికారులు తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజలకు నేరుగా సేవలు అందించడం, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, గ్రామాలలో పెండింగ్ సమస్యలను పరిష్కరించడం ప్రధాన లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ ప్రణాళిక కింద సంక్షేమం, వ్యవసాయం, క్రీడలు, యువత అభివృద్ధి, నూతన ఆవిష్కరణలు, గ్రామాభివృద్ధి వంటి అనేక అంశాలపై విడతల వారీగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఇక నేటి నుంచి ఈ నెల 15వ తేదీ వరకు పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. గ్రామాలలో శుభ్రతను మెరుగుపరచడం, ప్రజల నుండి వచ్చే వినతులను స్వీకరించి వెంటనే పరిష్కరించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్లో ఉన్న ఫైళ్లను క్లియర్ చేయడం వంటి చర్యలను చేపట్టనున్నారు.ఈ నేపథ్యంలో కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో ప్రత్యేకంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్



ఎడ్ల వినీల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు కలిసి గ్రామపంచాయతీ కార్యాలయం పరిసరాలను శుభ్రపరిచారు. చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల వినీల మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరుగుతాయని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ సెక్రటరీ, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంతో గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

# క్యాసంపల్లి తండా నర్సరీని సందర్శించిన సర్పంచ్

**కామారెడ్డి రూరల్ మార్చి 6 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండాలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీని గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో పెంచుతున్న వివిధ రకాల మొక్కల పరిస్థితిని పరిశీలిస్తూ వాటి సంరక్షణపై గ్రామపంచాయతీ సెక్రటరీ నాగరాణి కలిసి సమీక్ష నిర్వహించారు.

నర్సరీలో పెంచుతున్న మొక్కల పెరుగుదల, నీటి సరఫరా, ఎరువుల వినియోగం, సంరక్షణ చర్యల గురించి సర్పంచ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మొక్కలు ఆరోగ్యంగా పెరగడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నర్సరీ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సిబ్బందికి సూచించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గ్రామ నర్సరీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు రోడ్ల పక్కన, ప్రభుత్వ కార్యాలయాల వద్ద, పాఠశాలల వద్ద మరియు గ్రామ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటేందుకు నర్సరీలో పెద్ద ఎత్తున మొక్కలను పెంచాలని సూచించారు.



గ్రామ ప్రజలు కూడా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన కోరారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని గ్రామస్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ నాగరాణి గ్రామ సిబ్బంది, నర్సరీ కార్మికులు మరియు గ్రామానికి చెందిన పలువురు ప్రజలు పాల్గొన్నారు.

# గాంధారిలో 'వరుణ్ నెక్సా' సేల్స్ బుకింగ్ పాయింట్ ప్రారంభం



**గాంధారి, మార్చి 06 (ప్రజాజ్యోతి)**

ప్రముఖ వాహన విక్రయ సంస్థ వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ తన సేవలను విస్తరిస్తూ గాంధారి మండల కేంద్రంలో 'వరుణ్ నెక్సా' సేల్స్ బుకింగ్ పాయింట్ను శుక్రవారం ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జెడ్పీటీసీ హరలే తానాజీ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.స్థానిక వినియోగదారులకు నెక్సా బ్రాండ్కు చెందిన ప్రీమియం కార్లను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గాంధారిలోని కామారెడ్డి రోడ్డులో ఆదర్శ స్కూల్ సమీపంలో ఈ బుకింగ్ పాయింట్ను ఏర్పాటు చేశారు. ఇక్కడ నెక్సా కార్ల వివరాలు, టెస్ట్ డ్రైవ్, బుకింగ్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ మమ్మాయి



సంజీవ్, ఉపసర్పంచ్ భాస్కర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ పరమేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, మాజీ సొసైటీ చైర్మన్ పెద్దబూరి సాయికుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లైని రమేష్, బీజేపీ కౌన్సిల్ మెంబర్ జువ్వడి శ్రీకాంత్, వివిధ పార్టీ నాయకులు, నెక్సా సేల్స్ బృందం తదితరులు పాల్గొన్నారు.ఇకపై కొత్త కార్ల కొనుగోలు కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే ఈ సౌకర్యం లభించడం పట్ల వాహన ప్రియులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బస్వన్నపల్లి పాఠశాలలు, అంగన్వాడిపై తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ




**రాజంపేట మార్చి 06 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని బస్వన్నపల్లి గ్రామంలో శుక్రవారం తహసీల్దార్ కే. జానకి ఆకస్మికంగా పలు విద్యాసంస్థలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్వన్నపల్లి ప్రభుత్వ హై స్కూల్, ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. తనిఖీలలో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను పరిశీలించి, వంటశాల పరిస్థితులను భోజన తయారీ విధానాన్ని పరిశీలించారు. అలాగే సంబంధిత రికార్డులు, హాజరు నమోదులను తనిఖీ చేసి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పాఠశాలల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని అధికారులకు, సిబ్బందికి తహసీల్దార్ సూచించారు. ప్రభుత్వ పథకాలు విద్యార్థులకు సక్రమంగా అందేలా బాధ్యతతో పని చేయాలని ఆమె పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శ



**గాంధారి, మార్చి 06 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని దుర్గం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మేగావత్ పిర్యా తండ్రి మేగావత్ లాల్ సింగ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అలాగే మండలంలోని సోమారం తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మాలోత్ రమేష్ కుమార్తె సుజాత (18) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆ కుటుంబాన్ని కూడా మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంట మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

**గాంధారి మార్చి 06 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని పి ఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు శుక్రవారం ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. దోమకొండ హిస్టరీ లెక్చరర్, నేరల్ తాండకు చెందిన పూర్వ విద్యార్థి లబానా మేఘరాజ్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ మొత్తం 139 ఎగ్జామ్ ప్యాడ్స్ అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులతో మాట్లాడే అవకాశం కల్పించి సన్మానం చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. జీవితంలో తొలి మెట్టు అయిన పదో తరగతి పరీక్షలను విద్యార్థులు విజయవంతంగా రాసి ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కళతప్పిన గాంధారి వాగు

**మురికికూపంగా మారిన పవిత్ర ప్రవాహం**

**అరె కటిక మోతిలాల్, రచయిత**



గాంధారి మార్చి 06(ప్రజాజ్యోతి)

ఒకప్పుడు గ్రామ ప్రజలకు జీవనాడిగా నిలిచిన గాంధారి వాగు నేడు కాలుష్యంతో కళతప్పి మురికికూపంగా మారింది. పక్షుల కిలకిలరావాలు, పారే నీటి గలగలలతో కళకళలాడిన ఈ వాగు ప్రస్తుతం మురుగు నీటితో నిండిపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దల కథనాల ప్రకారం మాఘమాసంలో ఈ వాగులో స్నానం చేస్తే కాశీ గంగలో మునిగినంత పుణ్యం లభిస్తుందనే నమ్మకం ఉండేది. మాఘ అమావాస్య రోజున చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి శివునికి పూజలు చేస్తూ జాతరలా నిర్వహించేవారని చెబుతున్నారు. అయితే ప్రస్తుతం గ్రామంలోని మురుగు నీరు వాగులో కలుస్తుండటంతో పరిస్థితి విషమంగా మారింది. ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో నిండిన ఈ వాగులో బట్టలు ఉతికిన రజకులు, ఈతలు కొట్టిన చిన్నారులు నేడు దుర్వాసన వెదజల్లుతున్న వాగును చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగు ఇరువైపులా ఉన్న మద్ది, ఈత చెట్లు క్రమంగా అంతరించిపోతుండటంతో ప్రకృతి సౌందర్యం కూడా తగ్గిపోతోంది. వాగులో పేరుకుపోయిన పూడికను తొలగించి వెడల్పు, లోతు పెంచాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే మురుగు నీరు నేరుగా వాగులోకి చేరకుండా ప్రత్యామ్నాయ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. గాంధారి వాగు గ్రామ చరిత్ర, సంస్కృతికి ప్రతీక అని, దీనిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిదని కవి, రచయిత మోతీలాల్ ఆరె కటిక పేర్కొన్నారు. అధికారులు స్పందించి వాగుకు పునర్జీవం పోయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# మానసిక ఒత్తిడిని అధిగమించాలి





**- మానసిక వైద్య నిపుణులతో విద్యార్థులకు అవగాహన**

**- ముఖ్యఅతిథిగా హాజరైన దోమకొండ ఎక్సైజ్ ఎస్సై దీపిక**

**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 6 భిక్కనూరు (ప్రజా జ్యోతి)**

ప్రస్తుతం యువత చిన్న చిన్న విషయాలకి మనస్థాపానికి గురై, మానసిక స్థైర్యాన్ని కోల్పోయి ఆత్మహత్యలు చేసుకోవడం పరిపాటయింది. ఈ విషయమై భిక్కనూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు "మానసిక ఒత్తిడి- అధిగమించాల్సిన తీరు" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ రమణ, దోమకొండ ఎక్సైజ్ ఎస్సై దీపిక, సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డాక్టర్ రాహుల్ కుమార్ హాజరయ్యారు.

మానసిక ఒత్తిడి పై విద్యార్థులతో డాక్టర్ రమణ మాట్లాడుతూ..

విద్యార్థులకు మానసిక దృఢత్వం చాలా ముఖ్యమని, పరీక్షా కాలంలో ఎటువంటి మానసిక ఒత్తిడి లేకుండా ప్రాణాలిక బద్ధంగా సంసిద్ధమై చదువుకోవాలని సూచించారు. శారీరక ఆరోగ్యంతో పాటు, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించవచ్చు అన్నారు. పరీక్షల కాలంలో సాధారణంగా విద్యార్థుల్లో ఒత్తిడి ఆందోళన అలసట నిరాశావంటే మానసిక సమస్యలు ఎదురవుతాయని వాటిని అధిగమించేందుకు ప్రణాళిక బద్ధంగా పాఠ్యాంశాలను చదువుకోవాలని, సులువుగా ఉండే పాఠ్యాంశాలను ఎంపిక చేసుకొని చదవాలని సూచించారు. పరీక్షల కాలంలో మొబైల్ ఫోన్ టీవీ వంటి మధ్య మనకు దూరంగా ఉండాలని సూచించారు. పరీక్ష ఫలితాల్లో మార్కులు తక్కువ వచ్చాయని ఫెయిల్ అయ్యామని ఎటువంటి దిగులు చెందకుండా, మానసికంగా దృఢంగా ఉండి మరో మారు పరీక్షలు రాయడానికి సంసిద్ధం అవ్వాలే కానీ ఆత్మహత్య వంటి అనాలోచిత చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఒక్కసారి పరీక్షలో తప్పేమో అంటే మన మీదకు మరింత పదును పెట్టాల్సిన అవసరం ఉందని గ్రహించాలని విద్యార్థులకు సూచించారు.

ఎక్సైజ్ ఎస్సై దీపిక మాట్లాడుతూ...

ప్రస్తుతం ఉన్న మోడ్రన్ లైఫ్ కు అనుగుణంగా ఉండాలని టీనేజ్ విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాలకు బానిసలు కావడంతో అటు కుటుంబానికి,ఇటు సమాజానికి చాలా నష్టం వాటిల్లుతుందని తెలిపారు. కాబట్టి ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే చదువు మాత్రమే ఆయుధమని ఆమె సూచించారు.

జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్క్ డా. రాహుల్ మాట్లాడుతూ... విద్యార్థులకు మానసికంగా సమస్యలు ఏవైనా ఉంటే ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416, తెలియ మానసను సంప్రదించి కౌన్సిలింగ్ పొందవచ్చని, అదేవిధంగా డ్రగ్స్ గురించిన ఏదైనా సమాచారం14446 కి సమాచారం అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ - ఉపాధ్యాయులు, ఎక్సైజ్ శాఖ, ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## వైద్య శిబిరం ఏర్పాటు

కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 6 భిక్కనూరు (ప్రజా జ్యోతి)

భిక్కనూరు పట్టణంలోని సిద్దరామేశ్వర నగర్లో గల బిసి సంక్షేమ వసతి గృహంలో వైద్యాధికారి దివ్య ఆదేశాలతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల కు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్నవారికి మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధారిలో కేజీబీవీ బాలికలకు ఆరోగ్య అవగాహన



**గాంధారి మార్చి 06(ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో శుక్రవారం మొబైల్ హెల్త్ టీమ్ (ఎంహెచ్‌టీ) ఆధ్వర్యంలో విద్యార్థినుల శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య బృందం ఒత్తిడి నిర్వహణ, రక్తహీనత నివారణ, సరైన పోషకాహారం గురించి సూచనలు చేశారు. పరీక్షల సమయంలో ఆందోళనకు గురికాకుండా ప్రణాళికతో చదువుకోవాలని, తగినంత నిద్ర, ధ్యానం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని తెలిపారు. ఆకుకూరలు, బెల్లం, వేరుశెనగలు వంటి ఐరన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని, పాఠశాలలో అందించే ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను క్రమం తప్పకుండా వాడాలని సూచించారు. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవాలని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శిల్ప, డాక్టర్ మహమ్మద్ ఇష్తియానాథ్, ఫార్మాసిస్ట్ ఎల్లేశం, ఏఎన్ఎం జయసుధ, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్చ్ 24, 25 తేదీలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మూడో మహాసభలు జయప్రదం చేయండి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు
- ముఖ్య అతిథులుగా ప్రజా కవి ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 06. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లాలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ మహాసభలను మార్చి 24 25 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు ఈ మహాసభలకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములుగారు సిపిఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రజా కవి ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న హాజరవుతున్నట్లు తెలిపారు కామారెడ్డి జిల్లాలో నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ విజయాలు సాధించిన చరిత్ర ఉందని ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ఇళ్ల స్థలాలు సాగు భూములు పోడు భూములు రైతుల కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని సందర్భంగా జరిగే ఈ జిల్లా మహాసభలను జిల్లా నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాం

## తహసిల్దార్ ఆకస్మిక తనిఖీ

**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 6 బిక్కనూర్ (ప్రజా జ్యోతి)**

భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల తో పాటు అంగన్వాడి కేంద్రాన్ని, మీసేవ కేంద్రాన్ని భిక్కనూర్ తహసిల్దార్ సునీతా దేవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించడంతోపాటు విద్యార్థి తరగతి గదులను పరిశీలించి, విద్యార్థుల మేధస్సును పరీక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరి సాయ గౌడ్, ఉప సర్పంచ్ చైతన్య రెడ్డి, వార్డు మెంబర్లు, గిర్ధవర్ బాలయ్య, జిపిఓ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో ప్రజాస్వామ్యంపై అవగాహన పెంపు







**సత్యశోధక్ పాఠశాలలో 'మాక్ అసెంబ్లీ' నిర్వహణ**

నిజామాబాద్ రూరల్: మార్చి, 6 (ప్రజా జ్యోతి) విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగంపై అవగాహన పెంపొందించేందుకు సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాలలో శుక్రవారం 'మాక్ అసెంబ్లీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు పాత్రలను ధరించి చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు స్పీకర్, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు, ఎమ్మెల్యేల వేషధారణలో సభ నిర్వహణను అచ్చం అసెంబ్లీ తరహాలో ప్రదర్శించారు. ప్రశ్నోత్తరాలు, సంక్షేమ పథకాలపై చర్చలు, ప్రభుత్వ నిర్ణయాలపై విమర్శలు, సూచనలు చేస్తూ సభను కళ్లకు కట్టినట్టు నిర్వహించారు. అభివృద్ధి, విద్య, వైద్య రంగాలు, నూతన మున్సిపాలిటీల సవరణ, ప్రైవేట్ యూనివర్సిటీలు, రవాణా బిల్లులపై జరిగిన చర్చలు ఆద్యంతం ఆసక్తికరంగా సాగాయి. విద్యార్థులు తమ వాదనలు తార్కికంగా వినిపిస్తూ సభను సజావుగా నడిపారు.

ఈ సందర్భంగా సత్యశోధక్ పాఠశాల ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ మాక్ అసెంబ్లీ కార్యక్రమం విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియ, పార్లమెంటరీ విధానాలు, చట్టాల రూపకల్పన, రాజకీయ వ్యవస్థపై ప్రత్యక్ష అవగాహన కల్పించే ఉత్తమ విద్యా కార్యక్రమమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బృందకృషి, తార్కిక ఆలోచన, బహిరంగ ప్రసంగ నైపుణ్యాలు, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

కార్యక్రమం అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రథోత్సవంలో మార్మోగిన గోవింద నామం





మోర్తాడ్ మార్చ్ 6(ప్రజా జ్యోతి) శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక నవార్ణిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మోర్తాట్లో శుక్రవారం వేకువజామున జరిగిన స్వామి వారి రథోత్సవం మహా వైభవంగా జరిగింది. అర్ధరాత్రి రెండున్నర గంటలకు ప్రారంభమైన రథోత్సవం శుక్రవారం ఉదయం కల్లా తిరిగి ఆలయానికి చేరుకుంది. మోర్తాట్లో స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం విధితమే. ఇందులో భాగంగా గురువారం వేకువ జాముని స్వామివారికి విశేష అభిషేక అర్చన పుష్పాలంకరణ సేవలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం నుండే ఆలయానికి భక్తుల తాకిడి ప్రారంభమైంది. మోర్తాడ్ తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ఆలయానికి చేరుకుని స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి ఒంటిగంటకు ఆలయం ఎదుట విశేష రథ హోమాన్ని నిర్వహించిన అనంతరం తెలంగాణలోని అతి పెద్దదైన చెక్కరథానికి విశేష పూజలు చేశారు. బలిహరణం తర్వాత శ్రీదేవి భూదేవి సహిత స్వామివారి ఉత్సవమూర్తులను రథంపై వేంచేయింపజేశారు. భారీ ఎత్తున టపాసులను కాల్చిన అనంతరం రథయాత్ర ప్రారంభమైంది. అప్పటికే అక్కడికి చేరుకున్న వేలాదిగా పాల్గొన్న భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ స్వామి వారి రథాన్ని భక్తి శ్రద్ధలతో లాగడంతో మోర్తాడు వీధులన్నీ గోవింద నామస్మరణతో మార్మోగాయి. స్వామి వారి రథం రథమంటపం చుట్టూ ప్రదక్షిణ అనంతరం పెద్ద ఎత్తున భక్తులు స్వామివారికి మంగళ హారతులతో నీరాజనాలు పలికారు. భక్తుల పూజల అనంతరం తిరిగి రథయాత్ర ప్రారంభమైంది. వేకువ జామున 5 గంటలకల్లా తిరిగి స్వామి వారు ఆలయానికి చేరుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయమే పూర్ణాహుతి కార్యక్రమాన్ని ప్రముఖ యాగ్నీకులు మాధవాచారి ఆధ్వర్యంలో నిర్వహించగా అర్చకులు ప్రవీణ్ చార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొనగా మోర్తాడ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం చక్రతీర్థం కార్యక్రమంలో భాగంగా స్వామివారి పల్లకి సేవ గ్రామ శివారులకు చేరుకుంటుంది. అక్కడ చక్రస్నానం నిర్వహించిన అనంతరం తిరిగి గ్రామంలోని ప్రధాన వీధుల్లో పల్లకి సేవ వెళుతుంది. గ్రామస్తులంతా స్వామివారికి మంగళ నీరాజనాలు పలుకుతారు. శనివారం సాయంత్రం నాగవెల్లి ఏకాంతసేవ కార్యక్రమాలతో మోర్తాడ్ శ్రీనివాసుని వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.



## స్త్రీ నిధి రుణాల కోసం స్పెషల్ డ్రైవ్



**నాగిరెడ్డిపేట్,మార్చి6(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం స్త్రీ నిధి రుణాల రికవరీ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో వివిధ గ్రామాల మహిళా సంఘాలకు నుంచి రూ.28వేల 400 రుణాల రికవరీ చేసినట్లు సీసీ దత్తు తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘాల సభ్యులకు రుణాలు అందిస్తుందని,ఆ రుణాలను మహిళా సంఘాల సభ్యులు రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి రుణ సదుపాయం పొందాలని,తక్కువగా బకాయిలు ఉన్న మహిళా సంఘ సభ్యులు అందరూ రుణాలు త్వరగా చెల్లించుకోని, వెంటనే మీకు రుణం మంజూరు అవుతుందని ఇట్టి అవకాశం మహిళా సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సీసీలు,ఎండిసీసీ బ్యాంకు మేనేజర్,తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆరోగ్య శిబిరం





**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 6**
బీబీపేట మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం రోజున ఉదయం 09:00 గంటలకు మన బీబీపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రత్యేక ఆరోగ్య శిభిరం నిర్వహించడం జరుగుతుంది
ఈ శిబిరంలో స్త్రీ వ్యాధుల ప్రత్యేక వైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు,కీళ్ళు ఎముకలు వైద్యనిపులు, కంటి వైద్యనిపుణులు, దంత ( పండ్ల ) వైద్యులు,సాధారణ వ్యాధుల వైద్యనిపుణులు వస్తున్నారు. కావున బిబిపేట మండలంలోని సమస్త ప్రజలు ఇట్టి వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారిని మన బీబీపేట ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ఇట్టి చదవకాశాన్ని వినియోగించుకోగలరనీ తెలియజేశారు. వ్యాధి గ్రస్తులు వచ్చేటప్పుడు తమ వెంట ఆధారకార్డు ,ఫోన్ నంబర్ తప్పనిసరి తీసుకురావాలి అని బీబీపేట ప్రాథమిక దవఖాన ఆరోగ్య సిబ్బంది తెలియజేశారు.

## ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక

**రామారెడ్డి మార్చ్ 06 (ప్రజా జ్యోతి)**
99 రోజులు ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక వైద్య సేవల కార్యక్రమశీ నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భిణీల ఆరోగ్య పరీక్షలు,రక్తపోటు,షుగర్ పరీక్షలు,కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు,కంటి పరీక్షలు, వైద్య సలహాలు
టిబి, కుష్టు వ్యాధి పరీక్షలు,పిల్లల నిర్ధారణ చికిత్స టీకాకరణ సేవలు, హెచ్ఐవి, ఇతర అంటూ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఈ నెల 6 నుండి 12 వరకు నిర్వహించబడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్పెషలిస్ట్ డాక్టర్స్ డాక్టర్ సుమనరెడ్డి, గైనకాలజిస్ట్, డాక్టర్ శ్రావణ్ పిల్లల వైద్యులు, డాక్టర్ రాథోడ్ జీవన్ రావు జనరల్ మెడిసిన్, డాక్టర్ అఖిల్ పలపాటి డెంటల్ స్పెషలిస్ట్, డాక్టర్ వర్షిక రెడ్డి ఆప్తమాలజిస్ట్, డాక్టర్ చంద్రశేఖర్ ఆర్థోపెడిక్,ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సురేష్, వైద్యాధికారి శిరీష, డాక్టర్ చైతన్య, ప్రోగ్రాం ఆఫీసర్ పద్మజ, డిపిఓ మరియు హాస్పటల్ సిబ్బంది. పాల్గొన్నారు

# అడవి మధ్యలో నిమ్మ తోట ఆశ్చర్యంలో ప్రజలు






నిజామాబాద్ రూరల్: మార్చి 6 (ప్రజా జ్యోతి)
సిరికొండ అటవీ రేంజ్ పరిధిలోని సిరికొండ అటవీ భూమిలో ఉన్న అంగడి బజార్ ప్రాంతంలో నిమ్మ చెట్లు నాటడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పందిమడుగు గ్రామానికి చెందిన జరుపుల ప్రతాప్ అనే వ్యక్తి ఉపాధి హామీ పథకం కింద అక్కడ నిమ్మ చెట్లు నాటినట్లు తెలుస్తోంది. చీమన్‌పల్లి వెళ్లే రహదారి సమీపంలో, అడవి మధ్యలో దాదాపు 800 నిమ్మ చెట్లు నాటినట్లు సమాచారం. వాటికి నీరు అందించేందుకు 2000 లీటర్ల వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేశారు. వాటర్ పోయడానికి నిమ్మ చెట్లకు నీళ్లు పట్టడానికి నెలకు 6000 రూపాయలు ఉపాధి హామీ ద్వారా లబ్ధి పొందుతున్నానని ప్రతాప్ విలేకరులకు తెలిపారు. వాటర్ ట్యాంక్ తో కాకుండా వాగులోని నీటిని పిట్టర్ మ్యాక్స్ సహాయంతో నిమ్మ చెట్లకు నీటిని సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయంపై శుక్రవారం విలేకరుల బృందం అక్కడికి వెళ్లి జరుపుల ప్రతాప్‌ను ప్రశ్నించగా, 20 సంవత్సరాల క్రితం భూభారతి కోసం దరఖాస్తు చేసుకున్నానని, తన పేరు వచ్చిందని, అన్నీ చట్టబద్ధంగానే చేస్తున్నానని ఆయన తెలిపారు. ఉపాధి హామీ పథకం కిందనే ఈ నిమ్మ చెట్లు నాటినట్లు చెప్పారు. అయితే సాధారణంగా ఉపాధి హామీ పథకంలో పండ్ల చెట్లు ఇవ్వాలంటే సంబంధిత వ్యక్తి సొంత భూమి సర్వే నంబర్ ఆధారంగా పరిశీలించి అనుమతి ఇస్తారని అధికారులు చెబుతున్నారు. కానీ అడవి మధ్యలో నిమ్మ చెట్లు నాటడం పట్ల ఆశ్చర్యం ఉంది. ఈ విషయాన్ని విలేకరులు సిరికొండ అటవీ రేంజ్ అధికారి కె నర్సింగ్ రావు ను వివరణ కోరగా నేను కొత్తగా వచ్చాను విచారణ చేపట్టి అనంతరం మీకు వివరాలు తెలియజేస్తానని సమాధానం ఇచ్చారు. ఏపీవో రాజశేఖర్ ను ఉపాధి హామీ పథకంలో నిమ్మ చెట్లు ఏ విధంగా ఇచ్చారని వివరణ కోరగా గ్రామపంచాయతీ ఇచ్చిన సర్వే ఆధారంగా నిమ్మ చెట్లను అందించామని తెలిపారు. ఇది రెవెన్యూ భూమా? అటవీ భూమా? అనే అంశం అధికారుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## నూతన వధూవరులకు ఆశీర్వాదాలు అందించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి

**నిజామాబాద్ రూరల్: మార్చి, 6 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన కలిగోట నర్సయ్య కుమారుని వివాహ వేడుకలు శుక్రవారం పెర్కిట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ వేడుకకు డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహ బంధం ఎంతో పవిత్రమైనదని, పరస్పర అవగాహన, ప్రేమాభిమానాలతో జీవితాన్ని ముందుకు తీసుకెళ్లాలని వధూవరులకు సూచించారు. కొత్త దంపతులు సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ పెద్దల ఆశీస్సులు, బంధుమిత్రుల సహకారంతో వారు జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.
వివాహ వేడుకకు గ్రామస్తులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించి సంప్రదాయబద్ధంగా ఏర్పాట్లు చేశారు. వివాహ వేడుకలు సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించబడగా, గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సిరికొండ



మాజీ సర్పంచ్ చిట్యాల రవిశంకర్, కట్టాజి శ్రీనివాస్, ములుగు రాజేశ్వర్, మైలారం గణేష్‌తో పాటు 1991--92 సిరికొండ ఎస్ఎస్ బ్యాచ్‌కు చెందిన స్నేహితులు పాల్గొన్నారు. వారు నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండాలని కోరుకున్నారు. అలాగే గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు, స్నేహితులు, బంధువులు కార్యక్రమంలో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చ్. 6**
ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామంలో హత్య కేసులో నిందితుడు అరెస్ట్
ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో తండ్రి తన కుమారుడిని గొడ్డలితో హత్య చేసిన సంఘటనకు సంబంధించి పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిచడం జరిగింది
నల్లవెల్లి గ్రామానికి చెందిన కొత్తగుళ్ల లక్ష్మి (50), వృత్తి కూలి, ఇందల్వాయి పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇద్దరు కుమార్తెలు వివాహం అయ్యి తమ కుటుంబాలతో నివసిస్తున్నారు. పెద్ద కుమారుడు భాను చంద్ర జీవనోపాధి కోసం హైదరాబాద్‌లో పని చేస్తున్నాడు. చిన్న కుమారుడు భాను ప్రకాష్ (22) ఇంట్లోనే ఉండి ఎటువంటి పని చేయకుండా ఉండేవాడు. డబ్బుల విషయమై తరచూ తన తండ్రి కొత్తగుళ్ల కిషన్ (55)తో గొడవ పడేవాడు. ఇట్టి విషయంలో తేదీ
04-03-2026 సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో డబ్బుల విషయమై తండ్రి--కొడుకుల మధ్య గొడవ జరగడంతో, కోపంతో కిషన్ ఇంట్లో ఉన్న గొడ్డలితో తన కుమారుడు భాను ప్రకాష్ మెడపై దాడి చేసి హత్య చేసినట్లు సమాచారం. అనంతరం కిషన్ తన భార్యకు విషయం చెప్పి అక్కడి నుండి పరారయ్యాడు.
ఈ ఘటనపై ఇందల్వాయి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, పోలీసులు నిందితుడు కొత్తగుళ్ల కిషన్‌ను అరెస్ట్ చేసి నేడు నిందితుడిని రిమాండ్‌కు పంపడం జరిగింది



## సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి

– అభినందనలు తెలిపిన సేయింట్ పాల్ స్కూల్ కారస్పాండెంట్



**ఆర్మూర్,మార్చ్6 ప్రజాజ్యోతి**
ఆర్మూర్, సేయింట్ పాల్ స్కూల్ విద్యార్థి 69 వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన మాదరి ప్రణవ్‌ఈనెల 7 నుండి 9 వరకు జెడ్పిహెచ్ఎస్ నెల్లికుదురు, మహబూబాబాద్ జిల్లాలో జరగనున్న 69వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ పోటీలలో స్థానిక సెయింట్ పాల్ హై స్కూల్ మామిడిపల్లి 7 వ తరగతి చదువుతున్న విద్యార్థి బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మాదరి ప్రణవ్ సన్ అఫ్ మాదరి స్వామి,ఎంపికైనట్లు కరస్పాండెంట్ ఎనోక్ పాల్ ప్రిన్సిపాల్ సిసిలియా ఏంజెల్ తెలిపారు.

## గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి



**వర్ని ప్రజా జ్యోతి**
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ గ్రామపంచాయతీ కార్మికుల అధ్యక్షులు బుడ్డక్కల సాయిలు అన్నారు. వర్ని మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన చేసి వినతి పత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, అక్రమ తొలగింపులను నిలిపివేయాలని అన్నారు. అలాగే బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (జ×ుఖ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వర్ని మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుడ్డాక సాయిలు, మండల కార్యదర్శి సాయి చరణ్, అలాగే లక్ష్మి, గంగారం, లింగం, నర్సయ్య, సాయవ్వ తదితరులు పాల్గొన్నారు.

## కాలనిలో నీటి ఏద్దడికి శాశ్వత పరిష్కారం.

**రెంజల్, మార్చ్ 06(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండల కేంద్రంలోని 12వ వార్డులో సర్పంచ్ తిరుపతి లలితబుజ్జి ఆధ్వర్యంలో బోర్ ను వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లలితబుజ్జి మాట్లాడుతూ గ్రామంలో గల 12వ వార్డులో నీటి సమస్య ఉందని గ్రహించిన సర్పంచ్ నీటి సమస్య యొక్క శాశ్వత పరిష్కారానికై కొత్త బోర్ ను వేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర రావు, గ్రామ పెద్దలు చీలం రాకేష్ రెడ్డి, రవి, రాజు, షబ్బీర్, రజాక్,విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



# 100 రోజులు ఆరోగ్య కార్యక్రమ నిర్వహణ

**బాల్కొండ ఆర్సి ప్రజా జ్యోతి మార్చ్ 6**

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల కేంద్రంలోని భీంగల్ మున్సిపల్ పరిధిలో 100 రోజుల ఆరోగ్య కార్యక్రమాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, వ్యాధులపై అవగాహన కల్పించడం, పరిశుభ్రతపై సూచనలు ఇవ్వడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. వైద్య సిబ్బంది ప్రజలకు అవసరమైన సూచనలు అందిస్తూ ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

స్పెషలిస్ట్ డాక్టర్లు భీంగల్ పి హెచ్ సి కి రావడం జరిగింది జనరల్ మెడిసిన్ డాక్టర్ ప్రియాంక , డా . సంకీర్తన, ఆప్తాల్మజీ

డా .ఇర్షాద్ , గైనకాలజిస్ట్

డా. అర్చన, పీడియాట్రిక్

డా. ప్రవీణ్ డెంటిస్ట్

డా.సల్మాన్ ఆర్థోపెడిక్ హాజరు అయి సేవలు అందించారు ఈ కార్యక్రమంలో స్థానిక

డాక్టర్స్

డా .రవీందర్ డిప్యూటీ డిఎంహెచ్వో

డా శ్వేత, పి ఓ ఎం సి హెచ్

డా అజయ్ పవర్



డా అజ్మతున్నీసా బేగం

డా ప్రియాంక

డా శరత్ చంద్ర ,మరియు

పీహెచ్ ఎన్, సూపర్వైజర్లు, నర్సింగ్ ఌ ఫార్మసీ ఆఫీసర్లు, ఆరోగ్య కార్యకర్తలు , ఆశాలు ఆయుష్ సిబ్బంది

డా మమత

డా తేజస్విని ,ఫార్మసిస్ట్, ఎస్ ఎన్ఓ, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు ఐకెపి సిబ్బంది , డి ఆర్ డి ఓ సిబ్బంది ఐకేపీ జిల్లా డిపియం సూదాం వెంకటేష్ ఐకేపీ.సీసీ లు పురస్తు నరేష్ వర్ణం శ్రీనివాస్ సిబి భాస్కర్. గడాల రఘుపతి సుమలత. ముత్యం గణేష్. మండల సమాఖ్య ఓబీ లు సత్తెమ్మ. లక్ష్మీ కూడా పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేయడం జరిగింది

# ఐ సీ డీ ఎస్ ఆధ్వర్యంలో సామూహిక సిమంతాలు

**ధర్పల్లి :మార్చ్ /06(ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని రామడుగు గ్రామములో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలంగాణ సీఎం ఆదేశానుసారం. అంగన్వాడి కేంద్రాలను బలోపితం చేయడానికి పౌష్టిక ఆహారం అందించేలా సీఎంపి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఆడపడుచులకు సామూహిక సీమంతాలు నిర్వహించాలని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాల్లో నిర్వాహకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు అదే విధంగా అధికారులను ఆదేశించడంతో. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, సహాయ సహకారాలు అందిస్తూ. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అండ గా ఉంటుందని అన్నారు.

రామడుగు గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులకు సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

. గ్రామంలోని ప్రతి గర్భిణీ ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి అక్కడ ఇచ్చే ఒక్కపూట సంపూర్ణ భోజనం తప్పకుండా తీసుకోవాలని తెలియజేశారు.అలాగే భోజనం తర్వాత ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో మెనూ ప్రకారంగా వండే భోజనంలో పోషకాహారం ఎంతో ఉంటుందని దానిని ప్రతి ఒక్క గర్భవతి ,బాలింత వినియోగించుకోవాలని తెలిపారు.అనంతరం ఐసిడిఎస్



సూపర్వైజర్ సరిత మాట్లాడుతూ.. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరినీ తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని నూతన జాతీయ విద్యా విధానం ప్రకారంగా అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన విద్యను బోధిస్తారని తల్లిదండ్రులకు తెలిపారు. ప్రతి నెల అంగన్వాడీ కేంద్రంలో రెండు రకాల కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్లు జరుపుతూ అవగాహన కార్యక్రమాలను కల్పించడం జరుగుతుందని అన్నారు

ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత, టీచర్ టీ. గోదావరి, మహిళలు గ్రామంలోని లబ్ధిదారులు, తల్లులు పాల్గొన్నారు.

## సిసి డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసిన సర్పంచ్.

రెంజల్, మార్చ్ 06(ప్రజాజ్యోతి ):

రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో పలు కాలనీలలో సిసి డ్రైనేజీ పనులకు సర్పంచ్ లచ్చావార్ సుహాసినినితిన్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. సర్పంచ్ సుహాసినినితిన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని పలు కాలనీలలో సిసి డ్రైనేజీల నిర్మాణాల కొరకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ నూతన డ్రైనేజీ నిర్మాణ పనులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరయ్యాయని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలోని ప్రతి ఒక్క సమస్యను గ్రామపంచాయతీ పాలకవర్గ సహకారంతో ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతామని గ్రామ ప్రజలకు తెలియజేశారు. అనంతరం గ్రామంలోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరఫున రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏకార్ పాషా, పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్,వార్డు మెంబర్లు దెబ్బడ రాజు, గంగాధర్, అశోక్,గ్రామస్తులు బొడ్డోళ్ళ సాయిలు, కంఠం గంగారాం,అనిల్, సాయిలు,కాలానివాసులు తదితరులు పాల్గొన్నారు



## మానసిక మార్పులు సామాజిక మార్పులు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చ్. 6**

ఇందల్వాయి జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్లో వర్డ్ స్వచ్ఛంద సంస్థ జక్రాన్పల్లి డిచ్పల్లి మండలాలకు కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా ఈ సుజాత గారు ఇందల్వాయి జెడ్ పి హెచ్ ఎస్ లో 8,9,10,క్లాస్ చదువుతున్న కిషోర్ బాలా బాలికలకు కౌమార దశలో వచ్చే మార్పులు శారీరక మార్పులు మానసిక మార్పులు సామాజిక మార్పులు వ్యక్తిగత పరిశుభ్రత పునరుత్పత్తి ఆరోగ్యం రుతు చక్రం గురించి లైంగిక ఆరోగ్యం హెచ్ఐవి ఎయిడ్స్ ఎలా వస్తుంది ఎలా రాదు చట్టాల గురించి అవేర్నెస్ కల్పించడం జరిగింది పిల్లల యొక్క డౌట్లు క్లియర్ చేయడం జరిగింది ఈ యొక్క ప్రోగ్రాంలో పాఠశాల ఇన్చార్జి శ్యామల కుమారి సైన్స్ టీచర్ తిరుపతి సార్ సుజలత మేడం ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొనడం జరిగింది

## పశు వైద్య శిబిరం



**కమ్మర్ పల్లి మార్చ్ 6,ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండలకేంద్రంతో పాటు హసకొత్తూర్ గ్రామాలో పశు వైద్యకళాశాల కోరుట్ల ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం డా.యమ్.శ్రీనివాస్,డా. సుష్మ, గ్రామ సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్, నలిమేల రేవతి గంగారెడ్డి లు చే ప్రారంభించరు. ఈ కార్యక్రమంలో డా.రవి కుమార్ పశువులకు వ్యాధులు అధ్యయనం చేసి, రోగ నిర్ధారణ పరీక్షలు చేసి చికిత్సలకు సంబంధించిన సలహాలు ఇవ్వడం జరిగింది. మరియు, డా.రమేష్ భూమయ్య పశువులకు పేడ పరీక్షలు ,రక్త పరీక్షలు నిర్వహించి తద్వారా పశువులకు వ్యాపించిన వ్యాధులను గుర్తించి తగిన చికిత్స నిర్వహించడం జరిగింది .అలాగే డా. వెంకటేష్, డా. అతిధి లోకవ్య ( గైనకాలజి ప్రొఫసర్లు ) గర్భనిర్ధారణ పరీక్షలు నిర్వహించి, గర్భ సమస్యల గురించి విశదీకరంగా వివరించి పలు సూచనలు ఇచ్చి తగిన చికిత్స లను నిర్వహించడం జరిగింది. అలాగే ఇతర అనారోగ్య సమస్యలు గొర్రెలు మరియు మేకలకు అనారోగ్య సమస్యలు గురించి డా. సాయి చరిత,డా. శ్రీకాంత్ (మెడిసిన్ ప్రొఫెసర్లు)పరిశీలించి తగు చికిత్స లను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 39 ఆవులు 105 బర్రెలు 147 గొర్రెలు 77 మేకలు, 17 కుక్కలకు చికిత్స నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ రావు మాట్లాడుతూ పశువులకు గర్భకోశ వ్యాధుల గురించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది డా.వసంత్( చౌటుపల్లి వెటర్నరీ డాక్టర్) ప్రవీణ్ రెడ్డి యల్.యస్.ఎ స్వరన్ గోపాలమిత్ర పాడి రైతులు పశు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు

